క్లుప్తంగా

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

పరిగి: తాండూర్ సాయిపూర్ గిరిజన బాలికల వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ ఘటన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్‌నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 15 మంది విద్యార్థినులకు అస్వస్థత కావడం బాధాకరమని పేర్కొన్నారు. వసతి గృహాల్లో, గురుకులాల్లో, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు భోజనం చేయాలంటే భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తనిఖీలకు వచ్చినప్పుడే భోజనం బాగా వండి అనంతరం యథావిధిగా వండుతున్నారని తెలిపారు.

కురుమల ఆత్మగౌరవానికి కృషి



కరపత్రాలు విడుదల చేస్తున్న కురుమ సంఘం నాయకులు

బొంరాస్‌పేట: ప్రతిఒక్కరూ కురుమల ఆత్మగౌరవానికి కృషి చేయాలని మండల కురుమ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని తుంకిమెట్లలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా కురుమ సంఘం నాయకులు మాట్లాడారు. కురుమల ఐక్యత, హక్కుల సాధనకు నిరంతరం సంఘటితం కావాలన్నారు. కోకపేటలో నిర్మించిన దొడ్డి కొమురయ్య ఆత్మగౌరవ భవనాన్ని ఈ నెల 14న సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు దీనికి పతిఒక్కరూ హాజరు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండ జుగేందర్, పరమేశ్వర్, జర్నలిస్టు శ్రీశైలం, పూజారి నర్సప్ప, ఒగ్గుబీరు, బాలప్ప, మోహన్, మల్లేశ్, వెంకటేశ్, యాదప్ప, మల్లప్ప పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

బంట్వారం: కోట్‌పల్లి మండలంలోని బీరోల్ గ్రామంలో ఎస్‌డీఎఫ్ నిధులతో రోడ్డు పనులను బుధవారం ప్రారంభించారు. శ్మశాన వాటిక నుంచి లైఫ్ ఫౌండేషన్ వరకు ఫార్మేషన్ రోడ్డు వేయనున్నారు. ఈ రోడ్డు నిర్మాణంతో గ్రామస్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని బీరోల్ మాజీ ఉపసర్పంచ్ కె శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రవీందర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మె బాటలో సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు



మోమిన్‌పేటలో మూతబడిన మండల వనరుల కేంద్రం

మోమిన్‌పేట: మండల పరిధిలోని సర్వశిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులు సమ్మె బాట పట్టారు. ఐదు రోజులుగా సమ్మెలో పాల్గొనడంతో మండల వనరుల కేంద్రం మూత పడింది. కేజీబీవీలో 14మంది, మండల వనరుల కేంద్రం, కాంప్లెక్సులతో కలిపి 7గురు కాంట్రాక్టు ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామన్నా విషయాన్ని వారు గుర్తు చేశారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించాలని కోరారు.

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం

ఏఎంసీ చైర్మన్ ఆకారం వేణుగోపాల్



దుద్యాల్‌లో సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

దుద్యాల్: సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరమని కొడంగల్ ఏఎంసీ చైర్మన్ ఆకారం వేణుగోపాల్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు రవి నాయక్ పేర్కొన్నారు. దుద్యాల్ గ్రామానికి చెందిన తొందుర్ లక్ష్మణ్‌కు రూ.19,500, సంట్రకుంట తండాకు చెందిన బిల్యా నాయక్‌కు రూ.60వేలు మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను బుధవారం ఆయా గ్రామాల్లో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అనారోగ్యంతో ఆసుపత్రి పాలైన పేదలకు మెరుగైన చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ఆసరగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పల్లెల్లో ‘పంచాయతీ’ సందడి

- పోలింగ్ కేంద్రాల గుర్తింపుపై అధికారుల కసరత్తు
- ఆనందం వ్యక్తం చేస్తున్న ఆశావహులు



దౌల్తాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయం



పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న ఎంపీడీఓ (ఫైల్)

దౌల్తాబాద్: స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ఇటీవల రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించడంతో బీసీ కమిషన్ ఏర్పాటు, సమగ్ర కుటుంబ సర్వే ముగింపుదశలో ఉన్నాయి. దీంతో అధికారులు ఎన్నికల ఏర్పాట్లపై కసరత్తు మొదలు పెడుతున్నట్లు తెలిసింది. ఆశావహులు మాత్రం ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జనవరి లేదా ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

ప్రత్యేకాధికారుల పాలన

2019 జనవరి 25న ఎన్నికలు నిర్వహించగా ఫిబ్రవరి 2న సర్పంచులు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ ఏడాది జనవరి 31న వారి పదవీ కాలం ముగిసింది. ఫిబ్రవరి 1నుంచి ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతుంది. 2023, నవంబరులో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించారు. ఆ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అధికారం కోల్పోవడంతో కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. జనవరిలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా కొత్తగా కొలువుదీరిన ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించింది. ఈ క్రమంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించలేదు. గెజిట్ స్థాయి అధికారులు ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

స్థానిక నేతల్లో ఉత్సాహం

సర్పంచి స్థానంపై కన్నేసిన వారి సంఖ్య అన్ని గ్రామాల్లోనూ అధికంగానే ఉంది. చాలామంది రాజకీయంగా ఎదగడానికి సర్పంచి పదవిని తొలిమెట్టుగా ఎంచుకుంటారు. సర్పంచి ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆశావహులు నిధులు సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తుంది. ముఖ్యంగా గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన వారు కూడా ఈ సారి ఎలాగైనా అధికారం చేజిక్కించుకోవాలని ప్రజలతో మమేకమవుతూ ఆయా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఎమ్మెల్యే, పార్లమెంట్ ఎన్నికల్లోనూ ఆయా పార్టీలకు ఎక్కువ ఓట్లు వేయించి సత్తా చాటేందుకు కృషి చేశారు. పార్టీల పరంగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించనప్పటికీ పరోక్షంగా ఆ ప్రభావం ఉంటుంది. ప్రధాన పార్టీలకు చెందిన ముఖ్యనాయకులు అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు గ్రామపంచాయతీ ఎన్నికలకు రిహార్సల్‌గా భావించాలని ప్రోత్సహించారు. మండలంలో 33 గ్రామపంచాయతీల్లో 43,868 ఓటర్లు ఉన్నారు. 308 వార్డులు ఉన్నాయి. ఈ వార్డుల్లో ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది.

బీటీ రోడ్డుకు శంకుస్థాపన



వాల్యా నాయక్ తండాకు బీటీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న నాయకులు

దుద్యాల్: మండల పరిధిలోని వాల్యా నాయక్ తండా బీటీ రోడ్డు పనులను బుధవారం కొడంగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకారం వేణుగోపాల్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దుద్యాల్ మండలంలోని ప్రతి పల్లెకు, ప్రతి తండాకు, ప్రతి గూడెనికి రోడ్డుసౌకర్యం మెరుగుపరుస్తామన్నారు. దుద్యాల్ నుంచి లగచర్లకు వెళ్లే మార్గంలోని ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి వాల్యా నాయక్ తండా వరకు రూ.65,20,000 వేలతో నిర్మించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ హయాంలోనే మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. తప్పనిసరిగా ఇచ్చిన హామీలన్ని అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ ఖలీల్ పాషా, కాంగ్రెస్ నాయకులు మెరుగు వెంకటయ్య, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో స్థానికులు కీలకం

జీపీ కార్యాలయం ప్రారంభం



అధికారులను సన్మానిస్తున్న గ్రామస్తులు

దోమ: గ్రామాభివృద్ధిలో గ్రామస్తుల భాగస్వామ్యం కీలకమని విద్యాధికారి వెంకట్, మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం, మాజీ ఉపసర్పంచ్ శ్రీకాంత్ పేర్కొన్నారు. బుధవారం మోత్కూర్‌లో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పంచాయతీ అభివృద్ధికి అనునిత్యం కృషి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆనంద్, మాజీ వార్డు సభ్యుడు నర్సింహులు, పంచాయతీ కార్యదర్శి రవీందర్‌రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాండు, గ్రామస్తులు గూద సురేందర్, ఎర్రసారంగి, సాకలి నందయ్య, కృష్ణ, సుధాకర్, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



బొంరాస్‌పేట: సీఎం కప్ విజేతలతో అధికారులు



బంట్వారం: టోర్నమెంట్ ప్రారంభిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్

- ఎంపీడీఓ వెంకన్నగౌడ్
- కోలాహలంగా సీఎం కప్

బొంరాస్‌పేట: క్రీడలతో మానసికోల్లాసం పెరుగుతుందని ఎంపీడీఓ వెంకన్నగౌడ్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో రెండోరోజు సీఎం కప్ క్రీడా పోటీలు కొనసాగాయి. ఎంపీడీఓ వెంకన్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ పోటీలు అండర్–14, అండర్–17 విభాగాల్లో వాలీబాల్, అథ్లెటిక్స్, యోగా పోటీలు నిర్వహించారు.

విజేతలు వీరే..

వాలీబాల్‌లో ప్రథమస్థానం బాపల్లితండా, ద్వితీయ చౌదర్‌పల్లి సాధించారు. లాంగ్ జంప్ బాలికలు ప్రథమస్థానం ఎంజేపీ బురాన్‌పూర్, ద్వితీయ స్థానం బొంరాస్‌పేట, బాలుర విభాగలో ప్రథమ విజయవర్ధన్, ద్వితీయ అశోక్ (దుప్చర్ల), షాట్‌పుట్ బాలుర విజయవర్ధన్, ద్వితీయ రూపేష్(బొంరాస్‌పేట), బాలికలు ప్రథమ నవిత కేజీబీవీ, ద్వితీయ కృష్ణవేణి, 100 మీటర్ల పరుగుపందెంలో ప్రథమస్థానం మస్రత్‌బేగం, ద్వితీయ అనూష(ఎంజేపీ) సాధించారు. వీరిని ఎంపీడీఓ వెంకన్‌గౌడ్, ఎంఈఓ హరిలాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో చౌదర్‌పల్లి జీహెచ్‌ఎం రవీందర్‌గౌడ్, పీడీలు గోపాల్, మహేశ్, శ్రీకాంత్, పీఈటీలు పాల్గొన్నారు.

గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి

బంట్వారం: గ్రామీణ యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కోట్‌పల్లి తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన ఎంఈఓ చంద్రప్పతో కలిసి కోట్‌పల్లి జెడ్పీహెచ్‌ఎస్ ఆవరణలో సీఎం కప్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసికోల్లాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కొడంగల్ రూరల్: మండల పరిధిలోని రుద్రారం 11కెవి లైన్ నిర్వహణ మరమ్మతు కారణంగా గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ ప్రవీణ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రుద్రారం, నాగారం, పాటిమీదిపల్లి గ్రామాల్లో ఉదయం 10గంటల నుంచి 12గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, విద్యుత్ వినియోగదారులు దీనికి సహకరించాలని ఆయన కోరారు.

రాజకీయ పార్టీలతో సమావేశం నేడు

బంట్వారం: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాజకీయ పార్టీల నాయకులతో మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు కోట్‌పల్లి ఎంపీడీఓ డానియల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోని పోలింగ్ స్టేషన్లు, ఫైనల్ పబ్లికేషన్స్‌పై సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. గురువారం ఉదయం 11:30 గంటలకు ఆయా రాజకీయ పార్టీల మండల అధ్యక్షులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

రామానుజా చారి మృతి బాధాకరం

బొంరాస్‌పేట: మండల పరిధిలోని ఏనెమీది తండాలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు రామానుజ చారి అకాల మరణం బాధాకరమని ఉపాధ్యాయ సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఉపాధ్యాయ సంఘాల పక్షాన మృతుడి కుటుంబ సభ్యులకు రూ.20వేలు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ హరిలాల్, అనిల్‌కుమార్, గౌరారం గోపాల్, బాకారం చంద్రశేఖర్, మల్లయ్య, శశిధర్, మల్లేశం, నరేందర్‌గౌడ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

ఎంపీడీఓ మహేశ్‌బాబు, తహసీల్దార్ పురుషోత్తం



మాట్లాడుతున్న ఎంపీడీఓ మహేశ్‌బాబు

దోమ: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు అందించే పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ మహేశ్‌బాబు, తహసీల్దార్ పురుషోత్తం పేర్కొన్నారు. బుధవారం దోమ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్లకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రతి సెంటర్‌లో చిన్నారులకు నాణ్యమైన భోజనం అందించేలా శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ విషయంలో టీచర్లు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సోమలింగం, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు ఉజ్వల, జగనన్న, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

పట్టణం మీదుగా బస్సులు నడపండి

- ఆర్‌ఎంకు ఎమ్మెల్యే వినతి



వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్‌రూరల్: ప్రయాణికుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని ఆర్టీసీ బస్సులను బైపాస్ రహదారి మీదుగా కాకుండా పట్టణం మీదుగా నడపాలని ఎమ్మెలే వీర్లపల్లి శంకర్ సూచించారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ సంతోష్‌కుమార్ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్టీసీ బస్సులను పట్టణంలో నుంచి నడపాలని కోరుతూ ఎమ్మెల్యే ఆర్‌ఎం సంతోష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉద్యోగాలు చేసుకునే యువత ప్రతిరోజు పట్టణం నుంచి హైదరాబాద్‌కు వెళ్తారని, రాత్రి సమయంలో తిరిగి పట్టణానికి వస్తుంటారన్నారు. రాత్రి సమయాల్లో బస్సులు బైపాస్ రహదారిపై వెళ్తుండడంతో షాద్‌నగర్‌కు వచ్చే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రయాణికుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని బస్సులను పట్టణం మీదుగా వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రయాణికులను ఇబ్బంది పెట్టకుండా ప్రధాన రహదారులలో బస్సులను కొనసాగించాలన్నారు. వెంటనే స్పందించిన ఆర్‌ఎం బైపాస్ నుంచి వెళ్తున్న బస్సులను షాద్‌నగర్ మీదుగా నడిపేందుకు కృషి చేస్తానన్నారు.

ఎంపీ శేషయ్యకు ఘన నివాళి

షాద్‌నగర్‌రూరల్: మున్సిపల్ పరిధిలోని ఎంపీ శేషయ్యనగర్ కమ్యూనిటీ హాల్‌లో బుధవారం కమ్మ సేవా సమితి అధ్యక్షుడు పాతూరివెంకట్‌రావు ఆధ్వర్యంలో ఎంపీ శేషయ్య 90వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ శేషయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శరత్, వసంతరావు, నాగేశ్వర్‌రావు, పినపాక ప్రభాకర్, మల్లేశ్వర్‌రావు, సత్యనారాయణ, శ్రీనివాస్‌రావు, వెంకట్‌రావు, నాగేశ్వర్‌రావు, శివ మోహనరావు, మస్తాన్‌రావు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత



ఎమ్మెల్సీకి ఆశీర్వచనాలు అందజేస్తున్న వేద పండితుడు

- ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి

కొత్తూరు: ఆధ్యాత్మికత అలవర్చుకునే వారికి మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని తీగాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామచంద్ర పంచముఖ ఆంజనేయస్వామి ఆలయాల్లో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. సనాతన, హిందూధర్మ పరిరక్షణకు తనవంతుగా కృషిచేస్తానని తెలిపారు. గ్రామాల్లో ఎక్కడైనా ఆలయాల నిర్మాణాలు, ఇతర వసతుల కల్పనకు తనవంతు ఆర్థికసాయం చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటానన్నారు. తీగాపూర్ గ్రామంలో నిర్మించిన సీతారామచంద్ర పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం చూడముచ్చటగా ఉందన్నారు. ఆలయ నిర్మాణంతో గ్రామంలో ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుందన్నారు. అంతకుముందు షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, ప్రతాప్‌రెడ్డితో పాటు పలువురు రాజకీయ నేతలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

వైద్యరంగానికి పెద్దపీట



108 వాహనాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్‌రూరల్: రాష్ట్ర ప్రభుత్వం వైద్యరంగానికి పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నియోజకవర్గంలోని నందిగామ, జిల్లేడ్ చౌదరిగూడ మండలాలకు ప్రభుత్వం రూ.24లక్షలతో నూతనంగా రెండు 108 అంబులెన్స్‌లను మంజూరు చేసింది. ఈ 108 అంబులెన్స్ సర్వీసులను బుధవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుమూల గ్రామాల ప్రజలకు సకాలంలో వైద్య సేవలను అందించాలనే ఆలోచనతో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి 108 అంబులెన్స్ సర్వీలను తీసుకొచ్చారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వాటిని కొనసాగిస్తూ మరిన్ని 108 అంబులెన్స్‌లను మంజూరు చేస్తున్నారని, అత్యవసర సమయాల్లో 108 అంబులెన్స్ సర్వీస్ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మి ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సులోచన, వైస్ చైర్మన్ మహ్మద్‌అలీఖాన్‌బాబబర్, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, నాయకులు పాల్గొన్నారు.

నిరుపేదల సంక్షేమమే ధ్యేయం

నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రభుత్వం మంజూరు చేసిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ పార్థసారథి, ఎంపీడీఓ బన్సీలాల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం వడ్డించాలి

- ఎంఈవో విజయరామారావు, తహసీల్దార్ కిషన్
- మధ్యాహ్నభోజన తనిఖీ
- సహపంక్తి భోజనం చేసిన అధికారులు



దుద్యాల్: చెట్టుపల్లి తండా కేజీబీవీలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంఈవో విజయరామారావు

దుద్యాల్: గురుకుల పాఠశాలలో విద్యార్థులకు పౌష్టికాహారం వడ్డించాలని ఎంఈవో విజయరామారావు, తహసీల్దార్ కిషన్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని చెట్టుపల్లి తండాలోని కస్తూర్బా గాంధీ గిరిజన బాలికల విద్యాలయంలో వారు మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మెనూ ప్రకారం భోజనం తప్పనిసరిగా అందజేయాలన్నారు. వంట సిబ్బంది నాణ్యతా ప్రమాణాలు పాటించి శుభ్రంగా వండాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని వంటసిబ్బందిని హెచ్చరించారు. చిలుముల మైల్వార్‌లోని మైనార్టీ గురుకుల పాఠశాలను రెవెన్యూ సిబ్బంది ఉషప్ప మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్ రూరల్‌లో..

కొడంగల్ రూరల్: మధ్యాహ్న భోజనం నాణ్యతతో రుచికరంగా ఉండాలని తహసీల్దార్ విజయకుమార్, ఎంపీడీఓ ఉషశ్రీ, ఎంఈఓ రాంరెడ్డి పేర్కొన్నారు. రావులపల్లి గ్రామంలోని ఉర్దూ మీడియం ప్రాథమికోన్నత పాఠశాలలో ఆకస్మికంగా బియ్యం, వంట సామగ్రి, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కిరాణ సరుకులు, బియ్యం, కూరగాయలు తదితర వాటిపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు.

వంట పాత్రలు శుభ్రంగా ఉంచుకోవాలి

యాలాల: మధ్యాహ్న భోజన ఏర్పాట్ల సమయంలో వంట పాత్రలను శుభ్రంచేసుకొని వంట చేయాలని వంట సిబ్బందితో తహసీల్దార్ అంజయ్య ఆదేశించారు. మండల పరిధిలోని ముద్దాయిపేట, సంగాయగుట్టతండా పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆయన వెంట ఆర్‌ఐ సాయి చరణ్, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

మోమిన్‌పేటలో..

మోమిన్‌పేట: విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని ఎంపీడీఓ విజయలక్ష్మి పేర్కొన్నారు. మండల పరిధిలోని మేకవనంపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి సహఫంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మల్లేశం, ఆర్‌ఐ గోవర్ధన్, ప్రధానోపాధ్యాయుడు గౌరిశంకర్, తదితరులు పాల్గొన్నారు.



కొడంగల్ రూరల్: విద్యార్థులతో మాట్లాడుతున్న తహసీల్దార్ విజయకుమార్



యాలాల: ముద్దాయిపేటలో మధ్యాహ్న భోజన ఏర్పాట్లను పరిశీలిస్తున్న తహసీల్దార్ అంజయ్య



మోమిన్‌పేట: మేకవనంపల్లి పాఠశాలలో సహఫంక్తి భోజనం చేస్తున్న విజయలక్ష్మి